The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౫ { ప్రమోదూతనామ సంవత్సర మాఘ బ॥ ౫ శనివారము 7-2-31 { సంచిక ౨౩

వితంతూద్వాహ శాసనము

గుప్త యుద్ధము

(భావకవి రామమూర్తిగారు)

సదాశివపేట కోమట్లగు వేంకటేశ్వర గుప్తగారు హైదరాబాదు [illegible] యొక్క వ్యాసమున్ వ్రాసి యనాథ లగు వితంతులపై విజయధ్వజమెత్తినారు. వీరి వాదములు వితండవాదములగు చమత్కార సముద్యలతో కూడినవిగ నున్నవి. ఈ చమత్కారములు వారు క్రొత్తగా తమ యపూర్వమేధాశక్తిచే సృష్టించినవని యేమియు తెలియని — [illegible] జూపించికొని సంతసించిన సంతసింపవచ్చును. కాని ప్రాజ్ఞులగు వీరేశలింగము గారలు మున్నగు [illegible] శాస్త్రజ్ఞులతో సహా యా మహానుభావునిపై ప్రాచ్యాచార్యులచే ప్రయోగింపబడియుండెను.

అనేక సంవత్సరముల క్రిందటనే శ్రీ వీరేశలింగముపంతులుగారిచే నీ యంశములన్నియు చర్చించి శోధించి నిర్వివాదముగా నిర్ధారింపబడి యుండెను. కావున చర్విత చర్వణముగా నవి యిచ్చట మరల వ్రాయుట యనవసరము.

ఆర్యమతము

కేశవరావుగారు ఆర్యమతావలంబులని యును, వీరార్యమతులగుటచే విధవావివాహములు కలవు అనియు గుప్తగారు వేదము [illegible]చినారు. కేశవరావుగారేకాక ఆర్యమతమును గురించి [illegible] గుప్తగారు [illegible]మించి విదగ్ధులు సిద్ధము చేసిపెట్టికొనినట్టున్నది. వారికొరకు అక్కర లేదు. కేశవరావుగారు ఆర్యులే గుప్తగారు బహుశా [illegible]

ఋషిమూలకాచార పరాయణులు తాము [illegible] ధర్మములను [illegible] తమ ప్రచారములను రాద్ధాంతము, ఆర్యమతములు అని విమర్శించుట [illegible] చేసికొనియున్నారు. ఆర్యసమాజమువారు హిందువులే [illegible] కొనినచో ఈ పనికిరాని ప్రయత్నముల [illegible] కోటికటి [illegible] ఆర్యసమాజమువారు [illegible] హిందూమతమునందే [illegible] ప్రాచీనమైనదియు సనాతనమగునో కొట్టుకొని [illegible] చిరించవలెను. ఎంతయుండి [illegible] శాస్త్రములు [illegible]

సమర్థించియున్నారు ఇక ముందు గుప్తవంటివారు ఆర్యులను నిష్కారణముగా నిందింపుట మానుకొనవలసినది.

యుక్తివాదన

కేశవరావుగారు యుక్తివాదన చేసినట్లు గుప్తగారు చేయలేదు. ఏమిచ్చినను గుప్తగారు వేదశాస్త్రనిదర్శనములు కల్పించి కష్టించి కొందరు [illegible] ఎటుకను పట్టుకొని వచ్చిన [illegible] కోర్టు నిరూపించి తక్కువదంతియు ముప్పలచేసి [illegible] వారిని పేరులు పెట్టి [illegible] వదరుటయే ప్రధానముగా భావించి నిరాకరించి [illegible]

శాస్త్రములు

గుప్తగారు చూపించినవి యజుర్వేదమంత్రమొకటి. మనుస్మృతి శ్లోకమొకటి నిన్న మొన్నటి నిర్ణయసింధు ప్రమాణ మొకటి. ఇంకను కొన్ని ప్రమాణ గ్రంథములను వారు చూపింపలేరు ఇప్పటికేమో చూపలేరు.

యజుర్వేద మంత్రమునకు గుప్తగారి యర్థమేమన ఒక యూపస్తంభమునకు రెండు త్రాళ్లు కట్టవచ్చును. రెండు యూపస్తంభములకు ఒక త్రాడును కట్టరాదు. అట్లే యొక పురుషుడు ఇద్దరు స్త్రీలను వివాహమాడవచ్చును. కాని యొక స్త్రీ యిద్దరు పురుషులను వివాహమాడరాదు.

ఈవిషయమున వీరేశలింగముగారు బాగుగా చర్చించి [illegible] వివాహమాడరాదని [illegible] నిరూపించియుండిరి. ఒకవేళ యీయర్థము సరికాదు [illegible] గుప్తగారు వాదింతురో వారికిట్లు మనవి చేయుచున్నాను. వేదములలో ననేకస్థలములందు వితంతూద్వాహముల యనుమతి కలదు.

వేదములలో ననేక స్థలములందు స్త్రీ పునర్వివాహము చేసికొనవచ్చునని మంత్రములు కలవు. అవి వీరేశలింగముగారి కృతులందు జూడదగును. వానికి సమాధానము గుప్తగారు చూపగలరు ఇట్టి ప్రకారము అనేక స్మృతులలో పునర్వివాహ పక్షమున శ్లోకములు కలవు వానికేమి సమాధానము. కలియుగ స్మృతియని చెప్పిన పరాశరస్మృతి కేమి జవాబు పురాణములలో అర్జునుడు వితంతువును పెండ్లి చేసికొనుట కేమి కారణము. ఇట్లు శ్రుతిస్మృతి పురాణములందు అనుమతి యున్నదని నిరూపింపబడియున్నది. ఇచ్చట నచ్చట వ్యతిరేక శ్లోకములొకటి రెండుండినంత మాత్రమున నేమయ్యెను అవి యనేకబలవత్తర ప్రమాణములను ఖండింపజాలవు. [illegible] అనేక గొప్ప శాస్త్రజ్ఞులు

వితంతూవివాహము శాస్త్రసమ్మతమని యొప్పుకొని యున్నారు మహామహోపాధ్యాయులు [illegible] ఇదే హైదరాబాదు రాష్ట్రములో శ్రీ పునర్వివాహము శాస్త్రసమ్మతమని ప్రచండపండితులు సమర్థించియుండిరి. గోలకొండ పత్రికలోను నా యుపన్యాస సారాంశము వేయబడియుండెను. అప్పుడు గుప్తగారుకూడ హైదరాబాదు నగరమందే యుండిరని నా యభిప్రాయము.

శ్రీ తనయిష్టపూర్వకముగా వివాహము చేసికొనకూడదట గాంధర్వమనేది [illegible] ఈ శ్లోకము కర్థమేమి? యాజ్ఞికులగా సహధర్మచారిణిగా [illegible] ప్రమాణము చేసి వేని [illegible] గుప్తగారు అనుచున్నారు, పురుషుడును [illegible] ఇత్యాదిగా యాజ్ఞ [illegible] కూడ్చి ప్రమాణము చేయును.

పాతివ్రత్యము

పాతివ్రత్యభంగము పునర్వివాహమువే కలుగునట. అట్లయిన పతివ్రతలెవ్వరు ద్రౌపది తారా అహల్యాదులను గూడ పూర్వము పెద్దలు పతివ్రతలని లేదా, పూర్వము బ్రాహ్మణులు [illegible] పంపుచు చేయలేదా? ఆనాటి ఋషులు ముఖ్యముగా పరాశరులవారు [illegible] చేయలేదా? ఋషుల భార్యలు వ్యభిచరించలేదా? [illegible] తల్లి యేమి చేసెను. సత్యవతి తల్లియగు [illegible] యేమి చేసెను అంబా అంబాలికలు [illegible] వీరిని పతివ్రతలనరా లేదా?

ఇంతియు గాక [illegible] శాస్త్రములలో [illegible] పాపములనుండి చర్చించియున్నారు [illegible] [illegible] [illegible] స్త్రీలు పాపులెట్లు [illegible] పునర్వివాహమునకు [illegible] దాయవిభాగములో [illegible] కావున మాగుప్తగారు పునర్వివాహమును వ్యభిచారమునకు మారుపేరని యనదలంచరుగాక!

శిశుహత్యలు పాశ్చాత్యదేశములలోనున్నవట కావున మనలో ప్రత్యేకత యేమియు లేదట కాని భ్రూణహత్యలవిషయము వారు చెప్పరు ఒకవేళ భ్రూణహత్యలును పాశ్చాత్యదేశములందుండిన చెప్పి [illegible] అనికూడ నిరూపింపగలరు

(రెండవ పేజి చూడుము)

(వెనుకటికి తరువాయి)

ద్విజాతులు

"బ్రహ్మతత్వ వాదోత్తమునకు, శాకునము ద్విజాతీయము ఏమి సంబంధమువిడదటకు! కలికాలములో బ్రాహ్మణ క్షత్రియులు రెండేయని శాస్త్రములు చెప్పును. ద్విజాతులవరెవ్వరు? హ్రాయశ్చిత్తాయణమైన పెకొలమున బ్రాహ్మణులు గాక్కరే ద్విజాతులు. క్షత్రియులు చెన్నటికో నమూలనాశనము చేసిరి, వైశ్యులు శూద్రులు. మీలనకొంటున్ను బుసికోత్రములు లేవు. వైశ్యధర్మము అనగా గోళ్లగానిక్రమపని—ఆవగాలపులకొయుటు, గొర్లను కాయుట (పాశుపాల్యము) సేద్యము చేయుట. కోమట్లు ఈపని చేయుటలేదు. కావున వైదికమంత్రముల హక్కు లేదు. వారికి యుపనయనము లేదు. ఒండ్లనాకొ పోగుల దారము మెడన వేసికొందురు. ఇంత మాత్రముచే ద్విజత్వము వచ్చినట్లయిన మాఅక్క సేల్ల దారము వసికొన్నంతనే ద్విజత్వము రాకూడదు. సాతెవాండ్రు, మహారాష్ట్రులు, కోండలివాండ్లు మున్నగు నానా సంఘములవారు బందము వేసికొందురు. కావున దారము ప్రధానము కాదు. ఉపనయనముతో కూడినదే యజ్ఞోపవీతము అదియే పరమపవిత్రం"

ఇట్లు గుప్తగారు ద్విజులు కొకన్నను బ్రాహ్మణుల (ద్విజుల) హక్కులకై పెక్కుడు నేర్చు విడిచి దూలుకత్తి పట్టుకొని వధము చిగించి శూద్రధర్మమునకు దిగినందులకు నాకు సవ్వునచ్చుచున్నది.

వితంతువుల గ అవి

అవి ప్రశ్నించిరారు' అధి గుప్తగారి కొరకు. సిగతి పకి తెలియను! వితంతువులవెంట రోల పడినాదవు బధిరత్వాదుల వెత్తుయుతూడ దైవవిధియట్లు దైవవిధిని పుణ్యకార్యముచే జయింపవచ్చునని శాస్త్రములే చెప్పును. నేటి కాలమునబధ్నను డాక్టర్లు బధిరత్వాదులను పోగొట్టుచున్నారు. వితంతువుకూడ "దైవవిధి" ని నోకి తన్నుతన్ని రెండవ పెండ్లి చేసికొనిన యాకర్మ యంతటితో మాయమగును.

విదేశీయులు!

వీరు మనకు పనికివచ్చినప్పుడు మనము పిలుతుము. మనల మెచ్చుకొన్నప్పుడు మన కమకూలముండినవారి మదకారంతుము, మనకు నచ్చకుండిన విదేశీయుల స్త్రీలు వ్యభిచారులు—దుర్మార్గులు—అనియే మేమెంచుటుము. మన వేంకటేశ్వర గుప్తగారు విదేశీయులు మన ధర్మముల మెచ్చుకొనినారని కొందరిపేరు సూచించినారు. ధర్మమంటే యేవి' వితంతూద్వాహావిషేధ ధర్మమును మెచ్చుకొనినారా! మేదో అనెడు కాంటెస్ ఫార్కువార్ మున్నగు వేదవేల పాద్రిలు పనధర్మములు లేకుంగని—అందు ముఖ్యముగా మనసెట్టి గారు మెచ్చుకొను పాత యాచారములను దూషించినసంగతి వీరికి తెలియుదా! తెలుసును! కాని కండ్లు మూసుకొనినారు!

అక్రమ సంతానము

వితంతూ సంతానము అక్రమసంతానమట! హిందువులందఱి లెక్కకు అక్రమసంతానమే! పురాతన ఋషులు, రాజుల వీరివంశములను కొంచము పరీక్షించి చూడుడు. ఇట్లే ముసల్మానులు అక్రమ సంతానమే! ఈ మాట శ్రేష్ఠిగారు తమ ముసల్మాను సోదరులతో ముద్దుగా చెప్పి దాని కెట్టి యుత్తరవు జవాబు వచ్చునో యనుభవించి పత్రికలో తెలుపుదురు గాక

ఆచరణీ కర్తవ్యము

ఈ శాసనము ఆచరణ శూన్య మగునట. అటు గాక ఈ శాసన ఫలితముగా కొక్క హిందూ వితంతువైనను లాభముపొందిన అదియే చాలును. ఎన్నియో శాసనములు ఆచరణ శూన్యములుగా నున్నవి యెన్నంత నే వాని గౌరవము తగ్గలేదు! లేక ప్రభుత్వమువారు వానిని రద్దుచేయలేదు.

ఇటుపైని

ప్రభుత్వమువారికి ప్రతి విషయములలో దఖ లిచ్చుటకు వెత్తుకొనియున్నట్లున్నది. వేదకించుట యీ పూర్వాచారవ్యాలకుపాదులకు యేమి. మీ వ్యవహారకాండను మరటనలిష్టీల్ కొద్దుతక శాశనాక్ శాసనములచేసినప్పుడు గుప్తిగారు పుట్టలేదు. కాని అప్పుడు కొంద్రి శాస్త్రజ్ఞులచేసిరొ హిందూధర్మములకు వ్యతిరేకముగా హైకోర్టులు ప్రివికౌన్సిలున్నూ ఇతరవియు తీర్పులు చేయుచుండగా వకీలుగారున్ను గుప్తగారు ప్లీడుచేయుచున్నారు. ధర్మశాస్త్రము మంటగలియుచున్నదే! ఇంకెట్లు!

గుప్తగారేఋషులైన

గుప్తగారొక ఋషిపుంగవులైయుండిన వారిప్రపంచమిట్లుండదు. శూద్రుల్లు బ్రాహ్మణులతో గూర్చుండిన వారి పిల్లల చెక్కించియుండును. ఎందుకు? మనుస్మృతిలో నట్లున్నది. శూద్రులు వేదములు చదివినవారి నాలుకకోయించి వారి చెవిలో ఎసముకరిగించి పోసి వారి గుండెకాయచీల్చివేయించియుండును ఏమనకు? ధర్మశాస్త్రములట్లు చెప్పుచున్నవి. ఎవరైన దొంగతనము చేసియుండిన వారిని గొంతు కోటించియుండును. ఏల? మనమిట్టిగారిట్లు పెలవిచ్చినారు గుప్తగారు తాము ప్రస్తుత కాలానుపూర్వపు మనుష్యులుగ గనబడుచున్నారు, వారికి ధర్మశాస్త్రములను రచ్చలకెక్కించుతారు. ధర్మశాస్త్రముల ప్రకారము నడచుకొనుట మీతోనగునా? మిమ్ము పుట్టించిన బ్రహ్మతోనగునా? మీవంటివారే హిందూమతమునకు వేరుపురుగు, తై యుండ లోకోపకారము చేయుచున్న పండిత కేశవరావుగారివంటి గొప్పవారి నధిక్షేపించి వ్యంగముగా దూషించ జాలెదరా?

యంత్రముల విక్రయము

ఇండియా ప్రభుత్వముయొక్క జానాపూరు సూరతు, నాసికు డిస్టిలరీ(Distiller ies)ల యంత్రములు ఇంజనీరింగు స్టోర్సు మున్నగునవి.

అల్లికస్టిల్సు, ఎలక్ట్రిక్ పంపింగుసెట్సు ఆవిరి పంపులు, ఎర్ కంప్రెసర్, గాను ఇంజనులు, బాయిలరులు, వాట్సన్ లావర్ రెఫ్రిజరేటర్ తూనికయంత్రములు రాగి ఇనుము ఉక్కు గొట్టములు మున్నగునవియును ఈయంత్రముల భాగములును ఇవియన్నియును ఇతరములును జానాపూర్ డిస్టిలరీలోగలవు తుక్కుర్లు, ఆటోమాటిక్ టెలిఫోను మున్నగునవి. నాసికుయందును, డైనామోలను, మోటారు, పంపులు, ఇతర ఇంజనీరింగు పరికరములు సూరతుయందును గలవు.

పైన సూచించినవానిలో అన్నియేకాని, ఏదైన ఒకటియేకాని, మొదలువ్రాసినచో చూపబడును పైయంత్రములలో పూర్తిలాటుయు లేక భాగములును కావలసినవారు అబ్కారి శాఖాధ్యక్షుల (Excise Commissioner)ల అధికార పత్రము పొంది దిగువ విక్రేతలకు వ్రాయవలయును.

ఎం. ఎల్. దిన్షా అండు కంపెని
౪౭ అపోలో స్ట్రీటు, ఫోర్టు బొంబాయి.

కృష్ణార్జున సంవాదము
లేక
గయోపాఖ్యానము

ప్రాచీనకవియు తిమ్మరుసుఅల్లుడును ౫ వందల సంవత్సరముల క్రిందటి కవియును నగు నాదెండ్ల గోపప్రధానిచే ప్రణీతము.

ద్విపద కావ్యము

పుటలు— (౫౦) వెల. (౦-౯-౦

శ్రీ శేషాద్రి రమణ కవులచే పీఠిక వ్రాయబడినది

దొరకుస్థలము—గోలకొండబుక్ డిపో
తూర్పుబజారు దక్షిణ హైదరాబాదు

రైతులదుస్థితి: ప్రభుత్వ కర్తవ్యము

(ఆర్. నారాయణ రెడ్డిగారు)

భారతదేశ మందలి ఇప్పుడు గొప్ప విషాదకరమైన స్థితియందున్నది. వస్తువుల ధరలన్నియు అతితీవ్రముగా తగ్గిపోవుచున్నవి. పంట వస్తువుల ధరలు సగమునకు సగము తగ్గిపోయినవి. ఎక్కువగా ధరలుతగ్గిపోయిన కొన్ని పంటవస్తువులు ఆముదములు, గోధుమలు, జొన్నలు, సజ్జలు, పత్తి, వడ్లు, ధాన్యములంత తక్కువధరలకు గలి అర్ధశతాబ్దము నుండెన్నడును అమ్మబడ లేదు. ఈ విధముగ ధరలు తగ్గుటకు కారణమును పలువురు పలువిధముల నభిప్రాయపడు చున్నారు. బొంబాయిలో ౨౯ డిసెంబరు ౧౯౩౦ తేదీన మార్వాడీ వర్తక సంఘాధ్యక్షులగు శ్రీయుత శివప్రతాపజోషి గారు వ్యాపారక్షీణతకు కారణములు జూపించుచు రాజకీయాందోళనమే కారణము గాదనియు, ఒక రూపాయికి (౧౮ అణాలకు) ౧౬ పెన్నీలు చెల్లింపవలసి యున్న ఇండియా గవర్నమెంటు వారిచే శాసింపబడిన స్థిరమైన మారకము రేటువలన సంవత్సరమున కెన్నియో కోట్ల రూపాయిలు యిండియానుండి యింగ్లండుకు పోవుచున్నవనియు, అది యేప్రస్తుత వ్యాపార క్షీణతకు ముఖ్యకారణమై యున్నదనియు నిరూపించి చూపిరి. కారణమేమైనను, వర్తకము సన్నగిల్లుటచే, అందులో ముఖ్యముగా పంటవస్తువుల ధరలు సగమునకు సగము తగ్గుటచే వర్తకులకే గాక, వ్యవసాయదారులకు గూడ నష్టములు కలుగ వలసివచ్చినది. హైదరాబాదు రాష్ట్రమందు హిందూదేశమునందలి యితర భాగములవలెనే జనసంఖ్యలో ప్రతిశతి ౫౦ మంది వ్యవసాయముపై జీవితము గడపువారై యున్నారు. వీరు ప్రభుత్వమునకు చెల్లింపవలసిన మాలుజారి పన్నంతయు, తమ భూములయందు పండించిన ముడివస్తువులను, బొంబాయి, కలకత్తా, కరాచి, మొదలగు రేవు పట్టణములకుఎగుమతిజేసి, దానివలనవారికి లభించు డబ్బుచే, చెల్లించుచున్నారు. ఈ వస్తువులు హైదరాబాదు రాష్ట్రమందు ముఖ్యముగా పెర్కొనదగిన విస్తారముగా నిదివరకు జరిగినదే అయియున్నది. కృషీవలుల దురదృష్టముచేత ధరలుకూడ యీవస్తువులకే తగ్గుటచేత, మాలుజారి పన్నయందలి అర్ధభాగముగూడ పంటవస్తువులు విక్రయించినచో లభించుట అసాధ్యమై పోయినది. ఇంత దారుణమైన వర్తకపు దెబ్బను కృషీవలులే విధముగ భరించుచున్నారో, పట్టణముల యందు హాయిగా సుఖజీవనము గడపుచున్నవారికింత గ్రామములయందు తిరిగి చూచిననేగాని తెలియ జాలదు. కోటీశ్వరులగు వర్తకులే, దారుణమైనయీ వర్తకపు దెబ్బకు నిలువలేక, దివాలాలు తీయుచుండ, స్వయంకృషిపై నాధారపడియుండి బీదలై, సాధారణ సమయముల యందుగూడ పొట్టకు రెండుపూటలకు సంపూర్ణముగా దొరకక బాధపడుచుండు కృషీవలుల స్థితి, ఇటువంటి అసాధారణ సమయమందు చెప్పనేల! వీరి జీవితయాత్ర ఎంతకష్టమై యున్నదో చదువరులే గ్రహింతురు గాక! ఇట్టికష్ట సమయములయందు ప్రభుత్వము ప్రజలకు తోడ్పడనిచో వ్యవసాయకులు, కష్టముల పాలగుటయేగాక, ప్రభుత్వముమెడ అసంతృప్తి గూడ వారి హృదయముల యందు నాటుకొని పోవును. హైదరాబాదు రాష్ట్రపు కృషీవలులు బీదలు ప్రభుత్వముయొక్క ఆర్థిక పరిస్థితి ఎంతయో సమంజసముగ నున్నదని, మొన్ననే హార్డింజు గారు తమ ఉపన్యాసమునందు సెలవిచ్చియుండిరి. దీనివలన నైజాం ప్రభుత్వము వారికి, రైతులకు సహాయముజేయు నవకాశముకలదని తేటతెల్లము కాగలదు. ప్రభుత్వము తక్షణమే రైతుల సహాయము తన కర్తవ్యముగాయెంచి, రైతులకు మాలుజారిపన్నులను సగమైనను తగ్గింపవలయును. శిస్తులిచ్చు పన్నులు, వర్తకమునందు ప్రస్తుత పరిస్థితులున్నంతవరకుండ వలయును.

అందుకోరునది స్వతంత్ర భారతము

పండిత మోతీలాలు నెహ్రూగారు భారతదేశము స్వాతంత్ర్యము పొందువరకు జీవింప దలచుచున్నారు.

కొన్నిదినముల క్రిందటనే అలహాబాదునకు వెళ్లిన యొక పత్రికరిట్లు తెలుపుచున్నారు:—

స్వస్థాన చాలక్రమముపై పండిత మోతీలాలు నెహ్రూగారిని చూచు సెలవు లభించినది. పండితుగారు తీవ్రమగు శయ్యపై పరుండియుండిరి. వారు చాల నీరసులైయున్నట్లు గన్పడిరి. దగ్గుచాలయుండెను. తమశరీరస్థితి ఏరీతిగానున్నదని అడుగగా వారిట్లు చెప్పిరి:—

"ఓ కవేళ ఎవ్వరైన నాయొక్క వైద్యుల ముఖలక్షణములు గమనించి జూచిన చాలకష్టముగా నున్నట్లు తెలిసికొనగలరు. కాని నాజీవితమంతయును పోరాటముతో గడిపితిని. నాకు మృత్యుభయము లేదు. డెబ్బది సంవత్సరములు జీవించితిని. కాని నేను స్వతంత్ర భారతము జూచువరకు జీవించ దలచుచున్నాను."

జాబులు

ఆంధ్రమహాసభాధ్యక్షులు

ద్వితీయాంధ్ర మహాసభ ఈమాసాంతమున జరుగనున్నది. కాన వ్యవధి చాలతక్కువగా నుంటచేమేము కోరునదేమన ఆంధ్రమహాసభాధ్యక్షులు అరువదినాలు లక్షలాంధ్రులచే నియమింపబడవలసి యుందురు. కనుక ఆంధ్రజిల్లాలవారును, కేంద్రసంఘమువారును ఆంధ్రప్రముఖులును ఈమహాసభయందభిమానము గలవారును త్వరలో మహాసభాధ్యక్షస్థానమునకు, సమర్థులగు వారి నామమును సూచించి యాహ్వాన సంఘమువారికి సహాయులగుదురు గాకయని కోరుచున్నాము.

ఆహ్వానసంఘ కార్యస్థానము దేవరకొండ ౧ ఫిబ్రవరి ౧౯౩౧ } ఇట్లు పగిడిమర్రి యెల్లయ్య వకీల్ ఆహ్వాన సంఘ కార్యదర్శి.

ఆంధ్రమహాసభ ద్వితీయ సమావేశము

మార్చి ప్రథమ వారమున ఆంధ్రమహాసభ ద్వితీయ సమావేశము నల్లగొండ జిల్లా, దేవరకొండలో జరుగనున్నది. యువక భావములుగల శ్రీబూర్గుల రామకృష్ణా రావుగారు వంటివారలు అధ్యక్షస్థాన మలంకరించనున్నారనియు తెలియుచున్నది. ఈమహాసభయందు సాంఘిక, భాషా విషయములు చర్చింప బడును. కానయువకులగువారు ఈసమావేశమున పాల్గొని, తమ వ్యక్తిత్వమును నిలుపుకొని, మహాసభను, విజయవంతముగు నట్లొనర్చెదరు గాకయని నమ్ముచున్నాను.

"ఆంధ్ర యువకుడు"

అదృష్టము మీ కొరకెదిరిచూచుచున్నది

ఇసామియా బజారునందుగలవాణీఅంతుకం పెనీ అగ్గిపెట్టెలబహుమానములను నొసగుటకై ఒక పద్ధతిని నిర్ణయించియుండిన సంగతి ఎల్లరకు తెలిసినవిషయమే. కాని ప్లేగువ్యాధివలన ఇదివరకు వేయబడినది జారీచేయబడిన లాటరీ బుక్కులు తిరిగి మాకు చేరినపిమ్మట బహుమానములొసగు తేది నిర్ణయింప బడును కనుక దేశీయులన్యథా భావించకుందురుగాక యని నమ్ముచున్నాము.

వాణీ అండు కంపెనీ.

ఇసామియా బజారు హైదరాబాదు దక్కన్

గోలకొండపత్రిక

[illegible]

[illegible]

మోతీలాల్ నెహ్రూగారు

హిందూస్థాన స్వాతంత్ర్య యోధులలో నగ్రగణ్యులై మిక్కిలి ఉత్కృష్టులై ప్రజల పాలిటి ప్రచండ శక్తియై యుండిన పండిత మోతీలాల్ నెహ్రూగారు శుక్రవారమునాడు కీర్తిశేషులైరని వినుటకత్యంత విషాదము కలుగుచున్నది. మోతీలాల్ నెహ్రూగారు క్రీ॥శ॥ ౧౮౬౧ సం॥లో జన్మించినవారు అనగా వీరి వయస్సు ౭౦ సంవత్సరములు. వీరు అలహాబాదు వాస్తవ్యులు. బాల్యమందు వీరి నగరమందే మ్యూరు కాలేజిలో విద్యాభ్యాసము నెరిపిరి. ౧౮౮౩ వ సంవత్సరములో హైకోర్టు వకీలు పదమును బొందిరి.

౧౯౧౯ వ సంవత్సరములో జాతీయ మహాసభకు (Congress) అధ్యక్షులైరి. అసహాయోద్యమ కాలములో వీరు [illegible] జెయిలులో నిర్బంధింపబడిరి. అటుతర్వాత అసహాయోద్యమము నశించిపోగా వీరు స్వరాజ్య పార్టీని స్థాపించి ఢిల్లీ శాసనసభలో రెండుమారులు ప్రతినిధిగా పోయి సేవచేసిరి.

మరల గత సంవత్సరము సత్యాగ్రహము ప్రారంభముకాగా వీరు తమ శాసన సభ్యత్వమును వదలుకొని యుద్యమమును నడపించిరి. అనుకుమారగడ్డ [illegible] లకు పంపబడగా తండ్రియగు నెహ్రూ జాతీయ మహాసభాధ్యక్షులై జెయిలుకు పోయిరి. జెయిలులో ఆరోగ్యము చెడుటచే రెండుమాసముల క్రిందట వీరిని వదలిపెట్టిరి. నాటినుండియు వీరి యారోగ్యము క్షీణించుచు వచ్చి తుదకు నిన్నటి దివసము మృతించిరి.

మోతీలాలు నెహ్రూగారు కోటీశ్వరులు. సీ. ఆర్. దాసు లెక్క వీరవలె ఫీజు వృత్తిలో సంపాదించినవారు హిందూస్థానములో లేరు. వచ్చిన ఫీజున సి. ఆర్. దాసుగారు నెలకు సుమారు ౭౦ వేల రూపాయలను సంపాదించుచుండిరి. వీరిదుపును పాశ్చాత్య వేషములతో మహారాజులను మించిన భోగములతో నుండెడివారు. వీరిదుపు [illegible] ౧౯౨౦ వ సంవత్సరమువరకు రాజకీయములందు ప్రవేశించలేదు. వీరిదుపు పంజాబు దురంతముల యుదంతము మహాత్మాగాంధీచే కను [illegible] [illegible] లో [illegible] మహాత్మాగాంధీగారు వీరి భావములను స్వరాజ్య పక్షమునకు మార్చివేసిరి. మహాభోగములనన్నియును వారు అంగములను వద లుకొనిరి [illegible]

[illegible] తుదకు మహాత్ములు మోటుబట్టు గట్టిరి. సుఖశయ్యలు వదలి చాపలు వేసిరి. గాంధీ టోపీ పెట్టిరి. [illegible] వేయుచు [illegible] వదలుకొని దరిద్రులవలె జీవింప సాగిరి. మొదటి తరగతి డబ్బాలలో స్పెషల్ సెలూనులలో పోవుటమాని మూడవతరగతి డబ్బాలలో ప్రయాణము చేయ మొగలిడిరి.

మోతీలాలు నెహ్రూగారి త్యాగ మహిమకు నదె ప్రధాన ఉదాహరణము. లేనిచో ఆరయనవలన కేలకొలది విద్యార్థులు విద్యాదానము పొందిరి. ఆరయన యిల్లు అదలకిని పత్రిమందు నుండెడిది. నవదేశమందెందరో కోటీశ్వరులు తమ ద్రవ్యములు ప్రాణములతో కాపాడికొని చత్తురు. వారు చచ్చినచో నెవరును చింతించరు. కాని నవతోషి తురు ఈ కోటీశ్వరుడు చనిపోవుటచే ప్రపంచ మంతయు సానుభూతి చేయుచు కన్నీరు విడుచుచున్నది. గత సంవత్సరము మొన్నిరెండు లక్షలవిలువజేయు తన సొంత భవనమగు ఆనందభవనమును వీరు కాంగ్రెసు వారికిచ్చి దానికి స్వరాజ్య భవనమని పేరుపెట్టిరి.

నెహ్రూగారి బుద్ధికుశలత వాదవృత్తిలోని నిరంతర జయమే చాటుచుండెడిది. వారివలె రాజ్యాంగ తంత్రము తెలిసినవారు జాతీయ నాయకులలో లజపతిరాయవంటి వారొకరిద్దరే. వీరు రౌండుటేబిల్ కాన్ఫరెన్సుకు నెహ్రూ రిపోర్టు తయారుచేసి దీని నుండియే వారి రాజ్యాంగ విజ్ఞానము వెల్లడియగుచున్నది.

నెహ్రూగారు శాసన సభలో చేసిన సేవ యపారము. నదె [illegible] లైలువంటివారు వీరి దెబ్బకు తాళజాలక తుదకు హిందూస్థానము నుండి పారిపోవుటకే తలచుకొనవలసి వచ్చెను. విరలశాయి పటేలుగారు శాసనసభాధ్యక్షులుగా నుండి కాలమున ఇంగ్లీషు ప్రభుత్వ సభ్యులేకాక ఆ వారి [illegible] కాని పటేలుగారికి సభ్యుల దళాలెక్కడ నెహ్రూగారెక్కడ పా దవులు [illegible] అనిపట్టినది. పటేలుగారు నెహ్రూ [illegible] అత్యంతభక్తి విధేయతలు చూపించువారు. శాసనసభలో నెహ్రూగారు ప్రభుత్వ ప్రతికూలముగా నిచ్చిన యుపన్యాసములు చదివినవారందరు వీరిలో నెట్టి ప్రతాపము వెలుగుచుండెనో గ్రహించియే యుందురు.

నెహ్రూగారు గొప్పదేశభక్తులు. వీరు దేశమునకై చేసిన సేవ, త్యాగము, పడిన కష్టములు తుదకు చనిపోవువరకు కూడ కలకత్తాలోను అలహాబాదులో [illegible] మొదలుకొని యుండు అను వీరి సలహాపొందుటను జూడ వీరియమూల్య సహాయము వర్ణింప శక్యము గానిది. వీరి మృత్యువుచే అత్యంతావసరమగు సమయములో దేశమునకు అపారనష్టము కలిగెను. వీరియాత్మకు పరమేశ్వరుడు శాంతినొసగుగాత.

ఓం శాంతిః శాంతిః శాంతి

వివిధవార్త

సివిల్ [illegible]

[illegible]

విదేశ విజ్ఞానము

[illegible]

భూకంపము

[illegible]

కర్ణాటక స్వరాజ్యము

[illegible] ప్రకటించిరి.

స్థానిక వార్తలు

దేశభాష పరీక్ష

దేశభాష (జనాబ్ మెట్రి) పరీక్ష [illegible] (మార్చి?) తేదినుండి [illegible] జరుగును.

కర్నూలు పురపాలక సంఘపు పన్నులు

[illegible] ప్రకటించిరి.

జంగీ [illegible] సెలవులు

[illegible] జాబుతో మాచుచున్నారు —

(౧) [illegible]

సర్ హైదరీ గారి రాక

[illegible]

స్వదేశీయ [illegible]

[illegible] దిగువ సర్క్యులర్ (సర్క్యులర్) వెలువరించినది —

శ్రీ నిజాము ప్రభువుగారు ప్రభుత్వోద్యోగులందరును విధేయులైయుండుటకుగాను ఫర్మానా జారీచేసిరి. తదానుసారము ప్రతి ఉద్యోగి తనకన్న పైఅధికారికి ఆజ్ఞాబద్ధుడైయుండవలసి తగుచర్య పుచ్చుకొనబడును. ఏదేని విషయము గూర్చి అధికారులు తమపైనుండు అధికారితో చెప్పవలచిన [illegible] పద్ధతిపై విన్నవించుకొనవలయును.

తుర్కీ సుల్తాను భార్య

వీరు తమ కుమార్తెతో ఇచటికి శ్రీ [illegible] ప్రభువుగారి సహాయము బడయుటకై వచ్చినట్లు తెలియుచున్నది.

గజదొంగ పారిపోయెను

ఈరోజు మధ్యాహ్నము ౧౨ గంటలకు హైకోర్టు రిమాండులో నుంచబడిన గజదొంగయగు [illegible] పారిపోయెనని తెలియుచున్నది.

నిర్మకుటభారతచక్రవర్తి నిర్యాణము

సత్యాగ్రహవార్తలు

సత్యాగ్రహము

సెప్టెంబరు ౪ తేది నాడు కరాచీలో విదేశీ వస్త్రములు [illegible] తీసికొని పోవుచున్న బండ్ల ముందు సత్యాగ్రహము [illegible] సత్యాగ్రహి విదేశీవస్త్రముల [illegible] వారు వచ్చి వస్త్రములను గొనిపోవుటలో [illegible] ౪ గురు సత్యాగ్రహులు పట్టుకొన బడిరి.

శిక్షలు

[illegible] కమలాదేవి అను స్త్రీలు ఈ నెల [illegible] నాడు [illegible] పట్టుకొన బడిరి వీరికి ఆరేసి నెలల [illegible] విధింపబడెను.

స్వరాజ్యము వచ్చిన పిదప.

[illegible] లాలుగారు గాంధీ గారి [illegible] స్వరాజ్యము వచ్చిన పిదప [illegible]

విడుదల

కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యులగు శ్రీయుత [illegible] ఈ నెల ౪ న [illegible] గావింపబడిరి.

నిర్బంధము కూడదు

[illegible] పనిచేయువారు ఈ నెల ౮ వ తేది నాడు [illegible] మహాత్ముని [illegible] ప్రజలు [illegible] నిర్బంధం కూడదనియు [illegible] ప్రయోగము చేయకూడదనియు [illegible]

లాఠీనిరసనసభ.

ఈ నెల ౪ వ తేది నాడు బొంబాయిలో జరిగిన [illegible] స్త్రీల [illegible] ప్రయోగించి [illegible] శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారి యాజమాన్యమున [illegible] అన్ని పక్షముల వారును [illegible] సభ [illegible] శ్రీయుతులు [illegible] మున్నగువారు ముఖ్యులు.

ఈ సభలో క్రింది తీర్మానము [illegible] బడెను—

“ఈ బొంబాయి మహిళా సభ [illegible] పోలీసు వారు స్త్రీలపై [illegible] నిరసించు చున్నది [illegible] స్త్రీలను నిర్దయతో కొట్టిరి.

[illegible] శాస్త్రి [illegible] శాంతి [illegible] ఈ సభ [illegible] చున్నది.

కస్తూరి బాయిగారు పోలీసు వారి [illegible] నిరసించు [illegible] స్త్రీల [illegible]

సభాంతమున [illegible] పట్టణము [illegible] ప్రదేశము [illegible] జరిగెను.

సోలా

[illegible] వ తేదినాడు [illegible] కార్యాలయమును సోదాచేసి [illegible] ప్రతులను [illegible] గొనిపోయిరి.

స్వర్గీయులైన మోతీలాలు

—

భారతదేశము తరుచు శోకసాగరమున మునిగిపోయెను.

—

ప్రముఖుల పరితాపము

—

పండిత మోతీలాలు నెహ్రూగారు [illegible] ఫిబ్రవరి ౬ వ తేది శుక్రవారము తెల్లవారు [illegible] గంటలకు [illegible] నగరమున [illegible] వారిని ఎక్స్‌రె పరీక్ష చేయుటకు బుధవారము [illegible] తెచ్చియుండిరి [illegible] ఎక్స్‌రె పరీక్ష చేయుటకు [illegible]

అలహాబాదు

ఈనగరమునకు మోతీలాలుగారు స్వర్గీయులైన వార్త వెంటనే తెలిసెను అన్నితరగతులవారును విచారసాగరమున మునిగిపోయిరి [illegible] పాఠశాలలును ఇతర సంస్థలును మూయబడెను హైకోర్టువారు [illegible] పండితుగారి సద్గుణముల ప్రశంసించుచు [illegible] ప్రకటించిరి.

సభ [illegible] అధ్యక్షులు [illegible] విచారమును ప్రకటించిరి.

ప్రముఖుల పరితాపము

[illegible] శాస్త్రి గారును [illegible] మోతీలాలు [illegible] బొంబాయిలో తెలిసెను [illegible] దేశీయ [illegible] సమయమున [illegible] జవాహరులాలు గారికి [illegible] బొంబాయి నాయకులు [illegible]

ఇప్పుడే [illegible] పట్టణము [illegible] సభ [illegible] తెలియుచున్నది.

ఇతర పట్టణములు

భారతదేశమునందలి అన్నిపట్టణములందును [illegible] అందరు [illegible] శోకసాగరమున మునిగి పోయిరి.



శ్రీ పండిత మోతీలాల్ నెహ్రూగారు

ఢిల్లీలో సంపూర్ణ హర్తాలు

ఢిల్లీలో సంపూర్ణ హర్తాలు జరుపబడెను మోతీలాలు గారి అకాలమరణము [illegible] అధికార అనధికారులును [illegible] నొనర్చిరి.

మద్రాసు

పండిట్జీ స్వర్గస్థులైనారని తెలియగనే ప్రకటన [illegible] పట్టణమంతయు తెలుపబడెను అన్నివిధములు అధికారులును [illegible] మోతీలాలుగారిని ప్రశంసించుచు విచారమును వెలిబుచ్చిరి [illegible] పండిట్జీ [illegible] కష్టము [illegible]

బొంబాయి

మోతీలాలు గారు [illegible] ఈ నగరమునందు [illegible] దుకాణములు మూయబడెను [illegible] జరగలేదు [illegible]

గాంధీగారి మరితలు

గాంధీగారు [illegible] ప్రతినిధితో [illegible] నుడివిరి—

[illegible] ప్రకటించు [illegible] పోలీసు వారి [illegible]

[illegible] సభ [illegible]

[illegible] శ్రీ [illegible] గాంధీ [illegible]

మహాలయ పక్షము.

(ఇటీవల వెలువడనున్న సురవరము ప్రతాపరెడ్డిగారి
హిందువుల పండుగలు
అను గ్రంథమునుండి)

ఇది భాద్రపద కృష్ణపక్షమందువచ్చును. ఈపక్షమందు హిందువులు తమతమ పితృదేవతలకు తర్పణములు విడుతురు ఈపక్షాంతమందు అజ్ఞాతులకు తర్పణములు విడుతురు. ఇవి చాల ముఖ్యమైన దినములు. ఈదినములలో, తప్పక చచ్చినవారికి శ్రాద్ధకర్మలు చేయవలెను. ఇది సర్వవర్ణముల వారిచే జేయబడును. బ్రాహ్మణులగువారు మంత్రపూర్వకముగా తర్పణములు విడుతురు. బ్రాహ్మణేతరులలో విశేష సంఖ్యాకులు మంత్రములు లేకయే చేయుదురు.

బ్రాహ్మణేతరులు—అనగా శూద్రులు చేయు పద్ధతి నించుక విచారింతము ఈభాద్రపదమాసములో మన యాంధ్రదేశమందు రెండు పండుగలను శూద్రులు ముఖ్యముగా జేయుదురు. ఒకటి "మాల పున్నమ" రెండవది "పెద్దల అమాస" దీనినే నోరుతిరుగక "పెతర్ల అమాస" అనియు, పెతాళ అమావాస్యయనియు పెత్రాళ అమావాస యనియు నపభ్రంశముగా నుచ్చరింతురు. ఇందు రెండవది పేరుచేతనే పితృదేవతల సంబంధము కలదని విశదమగును. భాద్రపద కృష్ణ ప్రతిపత్తునుండి యమావాస్యవరకెప్పుడైన పితృకర్మలు చేయవచ్చును. గాన శూద్రులొకదపటి దివసముననే జేయుదురు. ఆనాడు కొందరు మాంసముతోను, కొందరు భక్ష్యములతోను పండుగ జేసికొందురు.

ఇక మాలపున్నమ యననేమొ విచారింతము. మాలపున్నమను గురించి యిట్లు కథ చెప్పుదురు. జోకరయ్య యను తెలగవాడు మాలపిల్లనొకదానిని మోహించి దానిని బొందెనట. కేవలము పొందుటయేకాదు వారియింటిలో దినము మాంసము మెక్కుచుండెనట ఈతని జారత్వమును గుర్తించి పట్టవలెనని యాతని కులస్థులొకనాడు వీని స్త్రీయగు మాలి యింటికి బోవుచుండిరట అప్పుడే జోకరయ్య తనస్త్రీయగు మాలి యింట మాంసము భుజించుచు నొక ముంతను గోరుకు చుండెనట అంతనిలిచిచేయని మాతవిత్తో దనబంధువులు వచ్చుచున్నారని తెలుప గబగబ యామొముకను మ్రింగబోవ నది వీనిగొంతులో నిరికెనట అంతె జోకరయ్య గానే దవచే జనిపోయెను. అప్పుడా మాలలీ జోకరయ్యను నొక రొండిన గుంతలో బాతిపెట్టిరట.

జోకరయ్య స్వర్గలోకమునకు బోయెను అచ్చటి కింతకు మునుపే వినాయకుడనువారు బాగుగ గుడ్డాళ్లపరమాన్నమును, కుడుములను భుజించి కుంటుచుపోయియుండెను. (అనగా నీభాద్రపద మాసమందే శుక్ల చతుర్థి దివసమున వినాయక వ్రతము జరుగును కాన నీ విఘ్నేశ్వరుడు స్వర్గలోకము పోయినప్పుడు ఇంద్రుడు "ఏమయ్యా! లోకములో మానవుల స్థితిగతు లెట్లున్నవి" అని విచారించెనట. అప్పుడు "వెనకయ్య" యిట్లననట "ఏమిచెప్పేను దేవరా' లోకములో గాపులు, బాపలు, అందరు బలసిపోయినారు వర్షములు సమృద్ధి. పంటలు పుట్లుపుట్లు నాకు బొట్టబగుల మంచి మంచి తిండ్లు పెట్టగా మెక్కి పొట్ట బగిలి వచ్చితిని". ఈకథ విని యింద్రుడు వర్షమును బిగియబట్టెనట లోకమందు వానలులేక పున్నమవఱకే జనులకిక వర్షము రాదను భయము కలిగెనట. అప్పుడు పున్నమనాడు మన జోకరయ్య రొండిన గుంతలోబడి చావుతప్పి కన్నులొట్టబోయినట్లు పొర్లిలేచి స్వర్గమునకు బోయెను. ఇంద్రుడిటీవలివార్తలు—శుద్ధచతుర్థినుండిపున్నమవరకు లోకములోని జనులసంగతి యేమింతీమూ అనుచు దెలిసికొనదలచెను. కావునమనజోకరయ్య పోయినవెంటనే "ఏమయ్యా!ఇప్పుడెట్లున్నది మానవలోకము"అని ప్రశ్నించెనట అందులకు జోకరయ్య జవాబు "ఏమిచెప్పుదును దేవరా! ప్రపంచమందు వానలులేక లోకులుమూడులేక చచ్చుచున్నారు. నాకు బట్టలేదు బట్టుమని యన్నముపెట్టజాలక యొముకనోటిలో బెట్టి పటి గుంతలో బారవేసిరి. చెఱువులు, కుంటలు కొప్పులు, అన్ని యెండిపోయినవి."

ఇంద్రునికి దయగలిగెను. తాను బంధించిన మేఘములను మరలవిడిచెను వర్షములు సమృద్ధియయ్యెను. ఇట్లుపకారము చేసినందున నీజోకరయ్యను నీ దినము శూద్రులలో తెలగమాల మున్నగువారు పూజింతురు. జోకరయ్య మాలపిల్లను బొంది మాలకైనందున నీపండుగను మాలపున్నమ యనియందురట.

ఇదిమాల పున్నమను గురించి యాంధ్ర దేశమందు ప్రచారమందుండు కథ. పౌరాణికులొకటికల్పించిన ప్రజలు పదికల్పించు శక్తికలవారు. ఈకథకు మూలము కింవదంతి పురాణములప్ప నేపురాణమును గాదు. ఇది కేవలముకల్పితము. అబద్ధము.

ఇక యథార్థమును గుర్తించెదము. ఈ పండుగమహాలయపక్ష సంబంధమైనది. మహాలయ పదమునకు తారానాథుడు తన వాచస్పత్యము నందిట్లు వ్రాసియున్నారు. మహాలయః—మహాన్ అత్యాంతికే లయోయత్ర

కన్యాస్థరవికమాస కృష్ణపక్షే
"తిస్యాందద్యాత్ నచేద్దత్తం
పితౄణాం నై మహాలయే" భవిష్యపురాణము

మహాలయము అనగా గొప్ప వినాశనము లేకచావు. ఇది కన్యాసంక్రమణమాసమందు వచ్చును. అనగా భాద్రపద కృష్ణపక్షమందు వచ్చును. ఈపక్షమందు తిలతర్పణములచే బూజింపబడకుండినట్టి పితృదేవతలకు తర్పణముచేయవలెను అని భవిష్యత్పురాణ వచనము. కావున మహాలయపక్షమున పితృపూజలు జరుగు. ఇక యీ మాల పున్నమ అనుపదములలో "మాల" యనుపదము "మహాలయ" యను పదమున కుపభ్రంశము. శూద్రులు మహాలయ యనుమాటను నోరుదిరుగక "మహా"ను "మా" జేసి "మాలయ" యనుట కూడ కష్టముగా దోచి కడపటి అయ్యను బంపివేసి "మాల"ను జేసిరి. మాలయన జండాల జాతిభేదము కనుక జోకరయ్య కథను గల్పించిరి. ఈపండుగ పితృ సంబంధమనుట కీపున్నమనాడు శూద్రులు మాంసముచేతను, కల్లుసారాయి చేతను బండుగచేసికొనుట యొకనిదర్శనము. అయితే (పితరులకు,పెద్దలు) మాంసమునకేమైన సంబంధమున్నదాయన నున్నదని పురాణ ధర్మశాస్త్రములే చెప్పుచున్నవి. భారత శాంతిపర్వమందును, విష్ణుపురాణమందును, ఆపస్తంభమనుధర్మశాస్త్రాదులందును ప్రతిమాస మొక్కొకరీతి జంతు మాంసముచే శ్రాద్ధకర్మలు చేయవలెనని యాదేశములు కలవు.

మనుస్మృతి యిట్లాదేశించు చున్నది.

శ్లో॥ పితౄణాం మాసికం శ్రాద్ధ మన్వాహార్యం విదుర్బుధాః
తచ్చామిషేణ కర్తవ్యం ప్రశస్తేన ప్రయత్నతః॥

మాసికశ్రాద్ధమును ప్రశస్తమైన మాంసముచేత చేయవలసినది అని దీనిభావము.


శ్లో॥ భక్ష్యాన్ భోజ్యాంచ వివిధం మూలానిచ ఫలానిచ।
హృద్యాని చైవ మాంసాని పానాని సురభీణిచ॥

—మను. ౩ అ. ౨౨౭ శ్లో॥

ఈ శ్లోకముకూడ పితృశ్రాద్ధ కర్మలందు బ్రాహ్మణులకు—అందు ముఖ్యముగా వేదములుజదివిన బ్రాహ్మణులకు శ్రాద్ధానంతరము రుచికరమగు మాంసపుగూరచే గుడువబెట్టవలెనని చెప్పుచున్నది.

మనుస్మృతిలోని తృతీయాధ్యాయములో ౨౬౭, ౨౬౮, ౨౭౦, శ్లోకములలో చేపలమాంసము చేతను జింక పొట్టేలు, పక్షులు, మేక, దుప్పి, ముండ్లపంది. దున్నపోతు, కుందేలు, తాబేలు, వీనిమాంసముచే శ్రాద్ధముచేసిన పితృదేవత లత్యంతముగా తృప్తిపొందుదురని వర్ణింప బడియున్నది.

కాని నిటీవల బ్రాహ్మణులు మాంసభోజనము విడుచుట యుత్తమమని భావించి దానికాధారము కల్పింపనెంచి వృద్ధపరాశరునిచే "పలపైతృకం" కలియుగమందు వర్జ్యము అని చెప్పించిరి! కాని శూద్రులు మాత్రమింకను నీవిషయమున పఠాయీంగ' ధర్మమునే యాచరించు చున్నారు!!



"గాడు"

చిత్రగుప్తుడు

ఏ జాతి కాత్మగౌరవము లేదో యాజాతి కెందును గౌరవముండదు. ఏజాతి జనులు పరస్పరము గౌరవించుకొనరో యాజాతిలోని బీదవారే కాక క్రిమేణ ధనికులును నగౌరవమొందుట నిజము ఏజాతి కైకమత్యము లేదో యాజాతి నందరును కొట్టు మాట యటుండ తన్నుటగూడ సంభవించును.

కావున నేను ఆంధ్రులందరికినిసంబంధించిన యొకయన్యాయమును వెల్లడించి దానిని ముందు సంస్కరించు కొనుటకై యుద్యోగించుచున్నాను. మనలో బోయి మాల మాదిగ కుమ్మరి కురుమ చాకలి మంగలి మున్నగువారినిమనము తక్కువ జాతి శూద్రులని లెక్కపెట్టుచున్నాము. అందుచే నీ జాతులు సహితమట్లేయుండ వచ్చునని మోస పోయియున్నారు యదార్థముగా జూచిన వీరు తక్కువ కాదు తక్కినవారెక్కువకాదు. వీమ కాము చేయు పనులను హడ్తాలుచేసి మానికొనిన పై జాతులవారు ఏమిచేయుదురు పాయిఖానాల నెవరూడ్తురు చెప్పులెవ్వరు కుట్టుదురు గడ్డము లెవ్వరు గొరుగుదురు బట్టలెవ్వరుదుకుదురు పశువుల శవముల నెవరెత్తి వేయుదురు. ఊహించుడు మద్రాసులో ౧౦ఏండ్లక్రిందట గాడిచర్లహరి సర్వోత్తమరావుగారి (బ్రాహ్మణులు వీరున్నరా?) నాయకత్వమున ౩౦౦౦ మంది పాకీవారు పాయఖానాలూడ్చువారు) తమకు రెండింతల జీతమిచ్చిననే యాపని చేయుదుమని హడ్తాలు మూడుదినములు చేసిరి. నగరమంతయు ప్రత్యక్ష నరకమయ్యెను. వారు కోరినట్లు మునిసిపాలటీవారు జీతము హెచ్చించితీరిరి. కావున మనకొరకై యీజాతులు మహోపకారము చేయుచున్నవి. కాని మనము కృతజ్ఞులముగుటకు మారుగా వారిని కనిష్టముగా జూచుచున్నాము. మీదు మిక్కిలి శాస్త్రముల కట్టల విప్పి వారి ముఖములపై ఝళిపించుచున్నాము.

మన మీజాతులను ఒరే తురే యని పిలిచి యగౌరవ పరచుచున్నాము. గాని గాడు అని సంబోధించుచున్నాము. పుల్లిగా, పోచిగా, యల్లి అనియు రామిగాడు, గోపిగాడు, అనియు, రాములయ్యను యనియు వ్యాకరణ సూత్రభేద లక్షణములు వారివారినానావిధముల సంబోధించుచున్నాము ఇది సర్వసాధారణ మగుటచే మనము గోచిబట్ట వారిని చింపుల రుమాళ్ల వారిని, కంబడి కోక వారిని యెద్దేతనముగా నుండు వారిని చూచినంతనే "ఓరే—నీపేరేమిరా" అని పిలుతుము వారు నిట్టి ప్రియసంబోధనల కలవాటుపడుటచేతను, ఆత్మ గౌరవ శక్తి పొద్దుపోరిన దగుటచేతను. ఉఅబ్బా నేను రామిగాన్ని గాదా "అనితారా" లేక "నాపయల్లుగాడు" యనియో ప్రత్యుత్తర మిత్తురు ఇది చాలతప్పు మనసంఘమునకు దీనివలన గౌరవము రాజాలదు.

ఒక మునల్మానును గాని క్రైస్తవునిగాని ఒరే యని పిలిచిచూడుడు ఏమి జవాబు దొరకునో కావున వీరు వారివట్లుపిలువరెందులకు? వారికాత్మ గౌరవమున్నదికావున మన జనులకును ఆత్మ గౌరవము కలుగునట్లు చేయుడు. న్యాయస్థానములందును నిదేవిధముగ మనజనుల కగౌరవము కలుగుచున్నది కావుననే క్రింది సూచనలు చేయుచున్నాను.

౧. శూద్రజాతులవారు తమపిల్లలకు గాడు అను ప్రత్యయాంతముతో నామకరణము చేయకూడదు

౨. వారు తమ పేరులనడిగిన "గాడు" శబ్దముతో చెప్పకొనక రామయ్య, లక్ష్మయ్య అను పేరులను గాని లేక రామారావు, వంటి పేరులనుగాని, చెప్పకొన వలెను.

౩. తమనెవరైన నీచముగా "గాడు" అని సంబోధించిన వారికి బాగుగా గుర్తుండునట్లు బుద్ధి చెప్ప వలెను.

౪ పటేలు, పట్వారీలు, దేశముఖులు దొరలు, దాతలు బ్రాహ్మణాది యుత్తమ జాతులవారును, తమ సోదరులను నగౌరవించ కూడదు. అట్లు చేసినవారే దాని ఫలిత మనుభవింతురు. అమీనులు, తహసీల్దారులుసాధారణముగా "అరే పటేల్, అరేపట్వారీ" అనుట నేను వినియున్నాను. కావున తామెట్లు ఇట్టి వాక్యముల సహింపరో యితరులను నట్లేయని గ్రహించ వలెను.

౫ విద్యావంతులందరు గ్రామ గ్రామములలో నీవిషయమున ప్రబోధము కలిగింప గలరు.

ఇందుతోపాటిగ ఇంకొక లోపమును విమర్శింప దలచితిని. అది హిందూసోదరులు (మాల మాదిగలు) మున్నగువారు పెద్దజాతివారిని జూచిన వంగి వారిముందు నడచిపోవుదురు. ఈ బానిస తనమెందులకో తెలియదు. కావున నెవ్వరైనను సరిసరే. యెవ్వరికినెందును వంగవలసిన పనిలేదు.

ఈలోపములు మనము జనులలో మార్పించినట్లైన ఆంధ్రుల గౌరవమంతటను విశేషముగను ప్రతి ఆంధ్రుడును నితరమతస్థుల దృష్టిలో గౌరవనీయుడుగనుండును, ఇదియేకైకమత్యమునకు గమ్యమగును.

H E H. The Nizam's State Railway

మహా ఘనత వహించిన శ్రీ నిజాం స్టేటు రైల్వే

ప్రకటన

౧౯౩౧ సం॥రపు రంజాను సెలవులకును, ౧౯౩౧ ఫిబ్రవరి ౨౪, ౨౫ తేదులలో జరుగబడు తోట పంటల - కోళ్ళ, ప్రదర్శనమునకును, తగ్గింపు టికెట్లు

౧౯౩౧ ఫిబ్రవరి ౧౩ వ తేది శుక్రవారమునుండి ఫిబ్రవరి ౨౩ వ తేది సోమవారము వరకును ఫిబ్రవరి ౨౦ తేదినుంచి ది ౨౫ తేదివరకును, (రెండుదినములు చేరియుండును) మొదటి, రెండవ, మూడవ తరగతుల తగ్గింపు రిటర్న్ టికెట్లు రంజానుకొరకును, తోటపంటల కోళ్ళ ప్రదర్శనమునకును, ఈ రైల్వేయందు దిగువ తగ్గింపు కిరాయకు లోకల్ బుకింగు (Local Boking) లో నొసగబడును:—

మొదటి, రెండవ తరగతులు	ఒక మార్గమున ౩ మైళ్లపైన యెంతదూరమైనను	౧౧/౩ సింగల్ కిరాయ
మూడవ తరగతి మేలుకును, ఇతర బండ్లకును	,,	౧౩/౪ ,, ,,
మొదటి, రెండవ, మూడవ తరగతులు	ఒక మార్గమున ౧౦౦ మైళ్లు లేక అంతకు లోపల	రెండు సింగల్ జర్నీ కిరాయకన్న తక్కువయున్న ౧౦౧ మైళ్ల కొనగునట్టి తగ్గింపు కిరాయ.

౧౦౧ మైళ్లకు తగ్గింపుకిరాయ దిగువ విధముగ నుండును.—

	రు	అ	పా
మొదటి తరగతి	౧౨	౧౧	౦
రెండవ తరగతి	౬	౫	౦
మూడవ తరగతి (మేలు)	౩	౩	౦
(ఇతరబండ్లు)	౨	౧౨	౦

౧౨ సంవత్సరముల వయస్సుకు లోబడియుండు బాలబాలికలకు పైకిరాయలలో సగమునకు టికెట్లు ఇవ్వబడును.

ఈ టికెట్లు ౧౯౩౧ మార్చి ౧ తేది మధ్యరాత్రివరకు ప్రయాణము పూర్తిచేసికొని వచ్చుటకుపయోగ పడును.

రంజాను సెలవుల తగ్గింపుగూర్చిన ఇతర వరతులకు నిజాం స్టేటు రైల్వే టైంటేబిలు ౭౪ పేజిలో ౧౪ వ్యాసమును, ౧౯౩౦ సంవత్సరపు నెం. ౧౩ గైడుయును, చూడవలెను.

(అనుమతిచే)

చీఫుకమర్షియల్ మేనేజర్సు ఆఫీసు
సికింద్రాబాదు (దక్కన్)
౮–౨–౩౧

ఇ. ఎం. బర్నె
చీఫుకమర్షియల్ మేనేజర్

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జి. ఆర్. మూర్తి రబ్బర్ స్టాంపు మేకరు & స్టారిపేరర్ గౌలిగూడ

2 నా. శారీశంకరవర్మ రెసిడెన్సీబజార

టి ధర్మయ్యాచార్యు[illegible]రుభువనగిరి జిల్లగొం

REG No N 45 REG. No. M. 2185

గోలకొండపత్రిక
మూడు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

రు. ౩—౦—౦

అర్ధ ,, ౧—౮—౦

విడి పత్రిక ౦—౧—౬

Printed and Published by G. Ramakrishna Reddy at Golakonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy